క్లుప్తంగా

మొక్కు చెల్లింపు



కురవి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని గతంలో మొక్కిన మొక్కులను ఆదివారం ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ వైస్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్–సుజాతబాయి దంపతులు మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామికి మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ సభ్యుడు జెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్‌నాయక్, నాయకులు బోడరవినాయక్, యుగేందర్‌రెడ్డి, భట్టు దేవ్‌సింగ్, పరశురాం, అజ్మీరా రవినాయక్, మంగీలాల్‌నాయక్ పాల్గొన్నారు.

వీరన్న సన్నిధిలో ఎంపీ పూజలు



కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి వారిని ఎంపీ మాలోత్ కవిత దర్శించుకుని ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, మర్రి రంగారావు, తోటలాలయ్య, గుగులోత్ రవి, చిన్నం భాస్కర్, నూతక్కి నర్సింహరావు, దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, సంగెంభరత్, గార్లపాటి భరద్వాజ్‌రెడ్డి పాల్గొన్నారు. నేడు సోమవారం ఎంపీ కవిత జన్మదినం పురస్కరించుకుని ముందస్తుగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు

నర్సింహులపేట: మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపారు. ఆదివారం మండలంలో డ్రైవింగ్ చేస్తున్న ఐదుగురు మైనర్లను పట్టుకొని పీఎస్‌కు తరలించారు. ఒక్కొక్కరికి రూ.1000 జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపాడు. వాహనాలు మైనర్లు నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించాడు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మహబూబాబాద్: పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్ అని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. స్థానిక ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం రూ.18,32,000 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను 45 మంది లబ్ధిదారులకు ఎంపీ అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహబూబ్ పాషా, కౌన్సిలర్ సలీం, సర్పంచ్ బోడ లక్ష్మణ్, సంపత్, రాము పాల్గొన్నారు.

పాలాభిషేకం



డోర్నకల్: స్థానిక గాంధీ సెంటర్‌లో ఆదివారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆటోడ్రైవర్లు, జర్నలిస్టులు, డెలివరీ బాయ్స్‌కు రూ.5లక్షల భీమా సౌకర్యం కల్పించడాన్ని హర్షిస్తూ పాలాభిషేకం చేసి నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్‌చంద్‌జైన్, నాయకులు శ్రీనివాస్, ఎల్లావుల హరికృష్ణ, శీలం శ్రీనివాస్, విజయ్, సమ్మయ్య, హనుమ పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ



మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో బహుజన సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం సంక్షోభం నుంచి సంక్షేమ బాట పుస్తకాన్ని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డోలి సత్యనారాయణ ఆవిష్కరించాడు. కార్యక్రమంలో కవులు, రచయితలు సయ్యద్ ఖుర్షిద్, మద్దెర్ల రమేష్, కొమిరె వెంకన్న, నర్సయ్య, శ్రీనివాస్‌రావు, నాగేశ్వర్‌రావు, సీతారాములు, నవాబ్, ఇమామ్, రాజు, రాజేందర్ పాల్గొన్నారు.

భావమేదైనా ‘స్టేటస్’లోనే..

- గ్రీటింగ్ కార్డు ఒక తీపి జ్ఞాపకం
- తీరు మారిన నూతన పలకరింపు
- క్షణాల్లో వాట్సాప్‌లో శుభాకాంక్షలు

పెద్దవంగర: కాలం మారింది.. మాటలు కరువయ్యాయి.. ఆధునికత కొత్తపుంతలు తొక్కుతోంది. టెక్నాలజీ అన్ని రంగాల్లో ఊహించని విధంగా కాలుమోపింది. నాడు మనోభావాలను వ్యక్తం చేయాలంటే డిజిటల్ ప్లాట్‌ఫాం అందుబాటులో ఉండేది కాదు. నేడు స్మార్ట్‌ఫోన్ల రాకతో ఆలోచనలు సైతం స్మార్టుగానే మరాయి. ఇంకేముంది అందివచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించు కుంటున్నారు. క్షణాల్లో తమకు ఇష్టమున్నవారికి స్టేటస్‌లోనే శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకునే విధానంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి.

నెలరోజుల పాటు సందడే సందడి..

నూతన సంవత్సరం వచ్చిందంటే ఒకప్పుడు పోస్టు కార్డు సైజు గ్రీటింగ్స్, మ్యూజిక్ గ్రీటింగ్ కార్డులు సందడి చేసేవి. దేవుళ్లు, సీనరీస్, ఫ్లవర్స్, సినిమా



కనుమరుగైన గ్రీటింగ్ కార్డులు

హీరో బొమ్మలతో ఉండే కార్డుల వెనుక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అందమైన చేతిరాతతో రాసి నెలరోజులపాటు శుభాకాంక్షలు తెలిపేవారు. ప్రస్తుత పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. గ్రీటింగ్ కార్డుల స్థానంలో వాట్సప్ మెసేజ్‌లు, మెయిల్స్, ఫొటో షేరింగ్స్ వచ్చి చేరాయి. స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌కు వచ్చి చేరడంతో గ్రీటింగ్ కార్డులకు ఆదరణ తగ్గింది. ఎలాంటి సమాచారమైన ఎంతటి దూరమైనా సెకన్లలో చేరవేసే పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో గ్రీటింగ్ కార్డులు ఓ గుర్తుగానే మిగిలిపోతున్నాయి.

అంతా స్టేటస్‌లోనే..



నూతన సంవత్సరం వచ్చిందంటే ఒకప్పుడు గ్రీటింగ్ కార్డులు సందడి చేసేవి. నేడు సమాచారం ఏదైన సామాజిక మాధ్యమం ద్వారానే క్షణాల్లో చేరుతుంది.

- శిరీష, ఉపాధ్యాయురాలు, బొమ్మకల్లు

గ్రీటింగ్ కార్డు ఓ తీయని జ్ఞాపకం



సెల్‌ఫోన్ల వాడకం పెరగడంతో గ్రీటింగ్స్ కార్డులకు ఆదరణ తగ్గిపోయింది. మా చిన్నతనంలో క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి వేడుకలకు గ్రీటింగ్స్ కార్డులతో శుభాకాంక్షలు తెలుపుకునే వాళ్లం. నేడు ఆ జ్ఞాపకాలు తీపి గుర్తులుగా మిగిలి పోతున్నాయి.

- ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, పెద్దవంగర

గ్యారంటీ పథకాల అమలు ఖాయం

- ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు బెల్లయ్యనాయక్

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి రెండు గ్యారంటీలను అమలు చేశారని, మిగతా గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తారని ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నాడు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బెల్లయ్యనాయక్ మాట్లాడుతూ.. ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు తమకు అర్జీ పెట్టుకోవాలని, త్వరలో నూతన రేషన్ కార్డులు జారీ చేస్తుందని తెలిపాడు. తొమ్మిదిన్నర ఏళ్ల అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, దళితుడిని సీఎం చేయలేదని, ఉపముఖ్యమంత్రిని తీసివేస్తే మాట్లాడని కడియం శ్రీహరి ఈరోజు విమర్శించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశాడు. తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్



మాట్లాడుతున్న తేజావత్ బెల్లయ్యనాయక్

గెలుపునకు ప్రజలు సహకరించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించాడు. రాబోయే ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ పార్టీ తనకే కేటాయిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఈ సమావేశంలో నాయకులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, గుగులోత్ వెంకటి, తిప్పర్తి శ్రీధర్, చెన్న సీతారాములు, సంపంగి రామచంద్రు, దండెం వెంకన్న, బోడ రవి పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలి

- ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ అర్బన్: పదేండ్ల తర్వాత తెలంగాణలో ప్రజాస్వామికపాలనను అందిస్తున్నామని ఉపాధ్యాయులు స్వేచ్ఛగా పనిచేసి విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఆదివారం టీపీటీఎఫ్ సహకార పరపతి సంఘం ఆరో వార్షిక సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ప్రతీ గ్రామంలో, తండాలో ప్రభుత్వ బడి కచ్చితంగా ఉండాలని, మూసివేసిన బడులను తెరిపించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. టీపీటీఎఫ్ లాంటి సంఘాలు సమాజానికి చాలా అవసరమని, విద్యార్థుల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. పదో తరగతిలో ఉత్తీర్ణశాతం పెంచే విధంగా కష్టపడి పని చేయాలన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు కవిత, జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం, నాయకులు బలాష్టి రమేష్, సోమ విష్ణువర్ధన్, సువర్ణ, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

పిల్లి సుధాకర్, సభ్యులు బోళ్ల మల్లారెడ్డి , పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి కోడెం శ్రీనివాస్, కోశాధికారి చెన్నూరి శ్రీనివాస్, మండల అధ్యక్ష కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, సజ్జనం విద్యాసాగర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు చేయూత అభినందనీయం

అనారోగ్యం ప్రమాదాలు ఆకస్మిక మరణాలతో ఉపాధ్యాయ కుటుంబాలు రోడ్డున పడకుండా టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ ద్వారా చేయూత ఇవ్వడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రవీందర్‌రావు

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికలు పాఠశాలలో ఆదివారం టీఎస్ యూటీఎఫ్ సభ్యురాలు కందుల అనూష సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రవీందర్‌రావు హాజరై మాట్లాడారు. అనూష భర్త కందుల నర్సయ్యకు, పిల్లలకు రూ.ఆరు లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, డీఈఓ రామారావు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కోశాధికారి నాగమణి, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, హెచ్‌ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి



నోట్‌బుక్స్ అందజేస్తున్న ఎస్సై, సొసైటీ బాధ్యులు

గార్ల: నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకొని నిరుపేద విద్యార్థులను ఆదుకోవాలని గార్ల ఎస్సై ఎస్.జీనత్‌కుమార్ సూచించారు. ఆదివారం గార్లలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో జస్ట్ ఫర్ లివింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చినప్పుడే విద్యకు సార్థకత చేకూరుతుందన్నారు. అనంతరం సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేసిన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, నోట్‌బుక్స్‌ను ఎస్సై చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సొసైటీ నిర్వాహకులు గండి సీతారామ్ గీత దంపతులు, పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు వడ్లమూడి దుర్గాప్రసాద్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, బానోత్ వెంకన్న, శ్రీరామ్‌నాయక్, గుండా వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ మాలోత్ వెంకట్‌లాల్, డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, కందునూరి శ్రీనివాస్, శ్రీనివాస్, హెచ్‌ఎం ఉషారాణి పాల్గొన్నారు.

ఆలయ కమిటీ సభ్యులకు సన్మానం

కేసముద్రం: మండలంలోని అమీనాపురం గ్రామంలో గల శ్రీభూనీలా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీ అధ్యక్షుడు వోలం మురళీ, ప్రధాన కార్యదర్శి బచ్చు పరమేశ్వర్, కోశాధికారి కోయగూరి యాకుబ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డిలను శనివారం రాత్రి ఆలయంలో కేసముద్రం వాకర్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు, కృష్ణమూర్తి, వసంతరావు, ప్రవీణ్‌కుమార్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

వైభవంగా సాయినాథుడి లక్షపుష్పార్చన

మహబూబాబాద్ రూరల్: షిర్డీ సాయినాథుడికి లక్షపుష్పార్చన పూజా కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని శ్రీసాయి మందిరంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సాయినాథుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి 24 ఏళ్లు అయిన సందర్భాన్ని పురస్కరించుకుని బాబాకు లక్షపుష్పార్చన పూజ చేశామని శ్రీసాయి మందిర సేవా ట్రస్ట్ అధ్యక్షుడు వందనం కమల్, కార్యదర్శి ఇమ్మడి చంద్రప్రకాష్, కోశాధికారి బొడ్ల రామకృష్ణ తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు 9రకాల పుష్పాలతో, పండ్లతో బాబాకు అర్చన చేశారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై మంగాచార్యులు, సహ అర్చకులు రామానుజాచార్యులు, భువనగిరి నాగేశ్వర్‌రావు, చౌడవరపు ఓంప్రకాష్, కొదుమూరి శివకుమార్, బవిరిశెట్టి నారాయణరావు, పులిమాటి ఫణికుమార్ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ట్రస్ట్ బాధ్యులు

11న జాతీయస్థాయి కరాటే పోటీలు

నర్సంపేట: పట్టణంలోని పద్మశాలి గార్డెన్‌లో 2024 ఫిబ్రవరి 11న చోటోఖాన్ జపాన్ కరాటే సంస్థ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కరాటే పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు కరాటే పోటీలకు సంబంధించిన లోగోను ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. టోర్నమెంట్‌కు 13 రాష్ట్రాలకు చెందిన 1200 మంది క్రీడాకారులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో శ్యామల గణేష్, షోటోకాం కరాటే సంస్థ తెలంగాణ అధ్యక్షుడు పాలాయి శ్రీనివాస్, ఇండియా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ జోషి రచ్చ శీను బాబు, తెలంగాణ స్టేట్ టెక్నికల్ డైరెక్టర్ భవానిచంద్, తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టుకు మాలధారులు

బయ్యారం: మండలంలోని పలుగ్రామాల్లో ఆంజనేయస్వామి మాలధారులు ఆదివారం ఇరుముడితో కొండగట్టు ఆలయానికి బయలుదేరారు. బయ్యారం, జగ్గతండా, వెంకట్రాంపురం, జగ్నాతండా, బాల్యాతండా, చోక్లాతండా, బాలాజీపేట తదితర గ్రామాల్లో దీక్ష నిర్వహించిన అనంతరం ఇరుముడులతో దైవదర్శనానికి వెళ్లారు.

మండల అధ్యక్షుడికి సన్మానం

కేసముద్రం: మండల కేంద్రంలో ముస్లిం దూదేకుల(నూర్ భాషా) సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావును ఆదివారం ఘనంగా సన్మానించాడు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపాడు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఎండి.రఫీ, పట్టణ అధ్యక్షుడు మోయినొద్దిన్, హుస్సేన్, అంకుష్, అలీ, షరీఫ్, మదార్, మౌలానా, చాంద్‌పాషా, ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాడాలి



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

కేసముద్రం: నియంతృత్వ పాలన సాగిస్తున్న ప్రధాని మోదీని గద్దె దించడమే కమ్యూనిస్టుల కర్తవ్యం కావాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మార్తనేని పాపారావు, మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. భవిష్యత్‌లో కమ్యూనిస్టులు బలపడి నూతన సమాజాన్ని ఆవిష్కరించాలన్నారు. ఇందుకు నిరంతరం ప్రజల మధ్య ఉండి ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాడాలన్నారు. అదేవిధంగా కేసముద్రంలో గత అధికార పార్టీ నేతలు ఆక్రమించిన ప్రభుత్వ భూమిని తక్షణమే అధికారులు స్వాధీనం చేసుకోవాలన్నారు. చాగంటి కిషన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యాకుబ్‌రెడ్డి, నర్సయ్య, శ్రీశైలం, జయరాజ్ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఏకం కావాలి

నెహ్రూసెంటర్: దేశ సమగ్రతను, సమైక్యతను కాపాడటమే తమ ధ్యేయమని, రాజ్యాంగ వ్యవస్థలను బీజేపీ ధ్వంసం చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ విమర్శించాడు. సీపీఎం మండల కమిటీ సమావేశం జోగ్యానాయక్ అధ్యక్షతన ఆదివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు వామపక్ష, ప్రజాతంత్ర, లౌకికశక్తులన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, పోరెడ్డి వెంకన్న, ఎండి.యాకుబ్, బుర్ర వెంకన్న, శేషం ప్రశాంత్, మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్

దరఖాస్తు ఫారాల కోసం బారులు



చిన్నగూడూరు: క్యూలో నిల్చున్న దివ్యాంగురాలు

చిన్నగూడూరు: ప్రజాపాలన దరఖాస్తు ఫారాల కోసం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో ఆదివారం జనం బారులుదీరారు. క్యూలో ఉన్న వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. దరఖాస్తు ఫారాలు వార్డుల పరంగా లేకుంటే ఇంటింటికీ పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

దరఖాస్తులు అందక ఇబ్బందులు

గార్ల: ఆరు గ్యారంటీల పథకాల కోసం ప్రభుత్వం పంపిణీ చేసిన దరఖాస్తులను ఇంటింటికీ అందజేయడంలో మండల అధికారులు వైఫల్యం చెందారని డీవైఎఫ్ఐ మండల నాయకుడు బాదం రాజేష్ ఆరోపించారు. ఆదివారం గార్లలో జరిగిన సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అర్హులందరికీ దరఖాస్తులు అందేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

నూతన సంవత్సర వేడుకలు



చిన్నగూడూరు: కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



డోర్నకల్: విద్యుత్ దీపాల వెలుగులో ఎఫిఫనీ చర్చి



డోర్నకల్: బేకరీ దుకాణం ముందు సందడి

డోర్నకల్: 2024 నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని డోర్నకల్‌తోపాటు పలు గ్రామాల్లో సందడి నెలకొంది. డోర్నకల్‌లోని పలు వీధుల్లో ఏర్పాటు చేసిన కేకుల విక్రయ కేంద్రాల్లో కేకులను భారీగా విక్రయించారు. చర్చిల్లో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

చిన్నగూడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లోని పలు పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలోని సమర్థ విద్యానికేతన్ ప్రైమరీ పాఠశాలల్లో చిన్నారులు, ఉపాధ్యాయులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం



తొర్రూరు రూరల్: ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి బదిలీ సహజమని పీఎస్ పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని నాంచారీమడూరు జయంతి కాలనీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రఘునందన్ రావు బదిలీపై వెళ్తున్న సందర్భంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరస్వామి, శ్రీధర్‌రెడ్డి, యాకాంబ్రం, కేదారి, ఉపేందర్, అనుపమ, శ్రీదేవి, ఎస్ఎంసీ చైర్మన్ రమేష్ పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లుకు ఘన నివాళి

నెహ్రూసెంటర్: ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు తలారి వెంకటేశ్వర్లు అని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఏరియాలో తలారి వెంకటేశ్వర్లు వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, పెరుగు కుమార్, నవీన్, సాంబలక్ష్మి, శ్రావణ్, అశోక్, ఐలయ్య, ప్రసాద్, నర్సమ్మ, శంకర్ పాల్గొన్నారు.